గణతంత్ర దినోత్సవ సంబరాల్లో క్రికెట్ టోర్నమెంట్

మెట్ పల్లి జనవరి 25 (వుదయం విలేఖరి) :

మెట్ పల్లి మండలం మూడు బొమ్మ మేడిపల్లిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ యువకులు ఆరు జట్లతో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు గణతంత్ర దినోత్సవ సంబరాల క్రికెట్ టోర్నమెంట్ పేరిట జరిగిన ఈ పోటీల్లో యువకులు భారీ ఎంపికతో పాల్గొని ఉత్సాహవంతంగా పోటీపడ్డారు ఈ టోర్నమెంట్ ద్వారా గ్రామంలో పండుగ వాతావరణం మరింత ఆకర్షణీయంగా మారింది ముగింపులో ఛత్రపతి శివాజీ మహారాజ్ జట్టు విజేతగా నిలిచింది జట్టు కెప్టెన్ జిన్నా శ్రీకాంత్ వైస్ కెప్టెన్ తరి మల్లికార్జున్ లు సంతోషం వ్యక్తం చేశారు విజేత జట్టుకు బహుమతులు సోమవారం జడ్పి హెచ్ఎస్ హైస్కూల్‌లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదానం చేస్తామని పంచాయతీ సాయి ప్రశాంత్ తెలిపారు ఈ టోర్నీ గ్రామంలో ఐక్యత యువత ఉత్సాహాన్ని పెంచి పండుగను మరింత ఉల్లాసంగా మార్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు

ఎమ్మెల్యే నందయ్య లను కలిసిన పొలాస గ్రామస్తులు

జగిత్యాల జనవరి 25 (వుదయం ప్రతినిధి):

జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ లేకపోవడం వల్ల వివాహ ఇతర శుభకార్యాలు నిర్వహించడం ఇబ్బందిగా మారిందని కావున షాదీ ఖానా మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసిన పొలాస గ్రామ నాయకులు మైనార్టీ ముఖ్య నేతలు

శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం

- **జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల జనవరి 25 (వుదయం ప్రతినిధి) :

జగిత్యాల శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో ఆదివారం శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం బ్రహ్మశ్రీ బుర్ర భాస్కర శర్మచే నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి హాజరై స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భాస్కర శర్మ ఆశీర్వచనాన్ని తీసుకున్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు ఊటూరి భాస్కర్ తాజోద్దీన్ కొత్తపల్లి శ్రీను పుల్లయ్య కుటుంబ సభ్యులు శంకర్ మేక పవన్ ప్రవీణ్ రావు జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు నక్క అశోక్ ఉదయ్ క్రాంతి సృంజయ్ నాని జగన్ రాజు తదితరులు పాల్గొన్నారు

కుల సంఘాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం



- **ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు మూడు చింతల నరేందర్ రెడ్డి**

జిన్నారం జనవరి 25 (వుదయం ప్రతినిధి):

గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి అన్ని విధాల సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఎమ్మెన్నార్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మూడుచింతల నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం భవన పై అంతస్తు నిర్మాణానికి సంబంధించి గడప ప్రతిష్ట పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల సంఘాల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసీదాస్ నాయకులు నర్సింగరావు అశోక్ మైపాల్ రెడ్డి ఆంజనేయులు శ్రీనివాస్ రవీందర్ రెడ్డి సంతోష్ రెడ్డి సురేష్ గౌడ్ నర్సింగ్ సాగర్ నర్సింలు నాగయ్య మల్లేష్ ఆంజనేయులు శ్రీశైలం విట్టల్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవి మండపంలో కార్మిక నాయకుడి ప్రత్యేక పూజలు

జిన్నారం జనవరి 25 (వుదయం ప్రతినిధి):

బొల్లారం డివిజన్ పరిధిలో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి మండపాన్ని ఆదివారం రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చదువుల తల్లి సరస్వతీ దేవి కృపాకటాక్షాలు అందరికీ సిద్ధించాలని ఆకాంక్షించారు. విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను మండప నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, లక్కన్ సింగ్, ప్రవీణ్ రెడ్డి, జితేందర్, ఉమాకాంత్, భక్తులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- **ఓటు హక్కు వినియోగంతోనే ప్రజాస్వామ్యం పటిష్టత**
- **జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ**

మహబూబ్ నగర్ జనవరి 25(వుదయం):

ప్రతి ఓటర్ ఎన్నికల్లోఓటు హక్కు వినియోగించుకోవాలని,ఓటు వినియోగంతోనే ప్రజాస్వామ్యం పటిష్టం అవుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.ఆదివారం, జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో 16 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో యువ, వికలాంగ, వృద్ధ ఓటర్లను కలెక్టర్ సన్మానం చేశారు.16 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాసం,వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థిని,విద్యార్థులకు సర్టిఫికెట్ ,బహుమతి ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లోజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూజాతీయ ఎన్నికల కమిషనర్, రాష్ట్ర ఎన్నికల సంఘం పిలుపు మేరకు నా భారత దేశం_నా ఓటు అనే అంశంతో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు నమోదు, వినియోగం పై భారత ఎన్నికల సంఘం ఆదేశాలననుసరించి ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 7,38,551 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని అన్నారు. 18 నుండి 19 సంవత్సరాల వయస్సు లో యువ ఓటర్లు 21,731 నమోదు చేసుకున్నారని, ఇందులో 12,316 యువకులు, 9415 మంది యువతులు ఉన్నారని తెలిపారు. ఇంకా నమోదు కాకుండా ఉన్న యువ ఓటర్ లు ఉన్నారని తెలిపారు వీరందరినీఓటర్ గా నమోదు చేయుటకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించాలని, కళాశాలలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్క యువతి, యువకుడు ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు.ఈ మధ్య కాలంలో జరిగిన ఎన్నికలను గమనిస్తే , పల్లెలతో పోల్చుకుంటే పట్టణాలలో ఓటింగ్ శాతం తగ్గుతుందని, దీనిని పెంచేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఓటు ఎంతో విలువైందని, ఓటు ఉన్న ప్రతి ఒక్క పౌరుడు ఓటును ఒక బాధ్యతగా భావించి కచ్చితంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమావేశంలో హాజరైన యువతి వ్యాకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారుల చే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,డి.పి.ఆర్.ఓ పి. శ్రీనివాస్,జిల్లా యువజన,క్రీడల అధికారి శ్రీనివాస్,ఎన్నికల డి.టి.జాఫర్,సి. ఎం.ఓ సుధాకర్ రెడ్డి ,జిల్లా రవాణా అధికారి రఘు,అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం,తదితరులు పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ....

జిల్లా కేంద్రంలోనిస్టేడియం గ్రౌండ్ నుండి 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగాఫిట్ ఇండియా సైకిల్ డ్రైవ్ ర్యాలీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు జండా ఊపి ప్రారంభించారు. 18 సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్క యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు.ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా, తిరిగి స్టేడియం గ్రౌండ్ వరకు నిర్వహించారు.కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పైడిమడుగులో వారసంత ప్రారంభం

కోరుట్ల జనవరి 25 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో ఆదివారం వారసంత ప్రారంభించారు గతంలో ఎప్పుడు లేనటువంటి వారసంతను గ్రామస్తుల సహకారంతో సర్పంచ్ బడుగు భూమేశ్వర్ ప్రారంభించారు ప్రతి ఆదివారం వారసంత నిర్వహిస్తామని ఈ వారసంతలో కూరగాయలు ఇతర వ్యాపార వాణిజ్య సముదాయాలలో తక్కువ రేటుకు అమ్మకాలు ఉంటాయని రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లి కూరగాయలు ఇతర వస్తువులను అమ్మడం కోసం కాకుండా స్వగ్రామంలో అందిస్తే వారికి గిట్టుబాటు అవుతుంది అలాగే ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు వారసంత నిర్వహించే షాపు యజమానులు గ్రామానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ప్రముఖ వ్యాపారవేత్త బిజెపిలో చేరిక



- **పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ అరవింద్**

జగిత్యాల జనవరి 25 (వుదయం ప్రతినిధి) :

జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త కేఎల్ గ్రూప్ చైర్మన్ కొండా లక్ష్మణ్ ఆదివారం హైదరాబాదులోని నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ నివాసంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ విధానాలు హిందుత్వంపై ఆయన తీసుకుంటున్న నిబద్ధత అలాగే భారతీయ జనతా పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ఇచ్చిన తేదీ ప్రకారం జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించి ఆ సభలో కొండా లక్ష్మణ్ కూడా అధికారికంగా పార్టీలో చేరనున్నారని కొండా లక్ష్మణ్ ఎంపీ అరవింద్ కు తెలియజేశారు

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబవుతున్న పోలీస్ కమిషనరేట్

వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 25:

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కమిషనరేట్ గ్రౌండ్‌లో వేదిక ఏర్పాటు, అలంకరణలు, సౌకర్యాల కల్పన పనులు వేగంగా జరుగుతున్నాయి.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ కమిషనరేట్ ప్రాంగణాన్ని జాతీయ జెండాలతో, త్రివర్ణ రంగుల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ముఖ్య అతిథుల కోసం ప్రత్యేక వేదికతో పాటు పరేడ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రతా పరంగా కూడా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు.

అలాగే జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసే స్టాల్స్ పనులు కూడా చివరి దశకు చేరుకుంటున్నాయి. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించేలా ఈ స్టాల్స్‌ను సిద్ధం చేస్తున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ప్రదర్శనలు ఆకట్టుకునేలా ఉండనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. జనవరి 26న జరిగే వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జాతీయ పండుగను ఘనంగా జరుపుకోవాలని అధికారులు కోరారు.

రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

- **విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే సంజయ్**

జగిత్యాల జనవరి 25 (వుదయం ప్రతినిధి) :

జగిత్యాల పట్టణానికి చెందిన రామ్ చరణ్ శ్రీజ శివ అండర్ 19 అండర్ 14 కరాటే ఛాంపియన్ షిప్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు తరపున పాల్గొని రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా రామ్ చరణ్ శ్రీజ శివ లను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ కరాటేతో ఆత్మరక్షణ మనోధైర్యం శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు తల్లిదండ్రులు చదువుతో పాటు క్రీడలు ఆత్మరక్షణ నైపుణ్యాన్ని ప్రోత్సహించాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆరుముల్ల పవన్ కోచ్ జగన్ ములసపు మహేష్ తదితరులు పాల్గొన్నారు

వెంకటేశ్వర దేవాలయంలో రథసప్తమి వేడుకలు

కోరుట్ల జనవరి 25 (వుదయం ప్రతినిధి) :

కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో తేదీ 25 01 2026 ఆదివారం రథసప్తమి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక అభిషేక అర్చనలు ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహచారి వైదిక నిర్వహణలో నిర్వహించారు పూజా కార్యక్రమం అనంతరం సూర్యప్రభ వాహనంపై స్వామివారు పట్టణ పురవీధుల గుండా వేంచేయగా మహిళలు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు రథసప్తమి కార్యక్రమం దాతగా బచ్చు శ్రీనివాస్ రమాదేవి దంపతులు వ్యవహరించారు ఈ సందర్భంగా ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలువేరి విజయకుమార్ చిట్యాల పద్మ ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

భజన మండలిని అవమానిస్తే సహించం

- **ఊరుకొండపేట ఆంజనేయస్వామి దేవాలయంలో భజన కమిటీఆవేదన**

ఊరుకొండ, జనవరి 26 వుదయం ప్రతినిధి):

మండలంలోని ఊరుకొండపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి భజన మండలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భజన కార్యక్రమాల కోసం అవసరమైన తబలాలు, హార్మోనియం, తాళాలు, మైకులు తదితర సాంస్కృతిక సామగ్రిని దాతల సహకారంతో సమకూర్చినట్లు భజన మండలి కమిటీ అధ్యక్షులు జంగయ్య యాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భజన కార్యక్రమాలు నిరంతరం కొనసాగితేనే దేవాలయానికి భక్తుల ఆదరణ పెరిగి అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాంటి భజన మండలి కమిటీని, సభ్యులను దేవాలయ పాలక మండలి మరియు సంబంధిత అధికారులు కించపరచడం తగదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భజన మండలి సభ్యుల కృషిని గుర్తించకుండా అవమానకరంగా వ్యవహరిస్తే ఇకపై సహించేది లేదని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎండోమెంట్ శాఖ అధికారులు కూడా జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా భజన మండలి సభ్యుల సౌకర్యార్థం భజన మండలికి ప్రత్యేక విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. భజన మండలిని లేదా కమిటీని అవమానపరిస్తే నిరాహార దీక్షకు కూడా వెనకాడబోమని జంగయ్య యాదవ్ హెచ్చరించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

- **ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించిన రజక సంఘం నేతలు...**

జగిత్యాల జనవరి 25 (వుదయం):

జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన జగిత్యాల రజక సంఘం నాయకులు ఈ సందర్భంగా జగిత్యాల మంచినీళ్ల బావి వద్ద గల శ్రీ మదేలేశ్వర స్వామి ఆలయం వద్ద సీసీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య నాయకులు మ్యకల పవన్ శ్రీనివాస్ రమేష్ గంగాధర్ రాజ గంగారం రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

కొండగట్టు అర్చకుల పై ఈవో వ్యాఖ్యలు సరికావు...

కోరుట్ల జనవరి 25 (వుదయం ప్రతినిధి):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు దేవాలయ అర్చకులను దేవాలయ ఈవో చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని కోరుట్ల మండల దూప దీప నైవేద్య సంఘ అధ్యక్షులు బ్రహ్మోన్నగారి శంకర్ శర్మ గౌరవాధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ కుమారాచార్య ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం దైవ ఆరాధలో ఉండే అర్చకులు దేవుని సేవలోనే ఉంటారని వారికి బయట విషయాలపై ఎటువంటి సంబంధం ఉండదని అధికారులు ఆదేశిస్తేనే అర్చకులు పని చేస్తారని అలాంటి అర్చకులను ఆలయ ఈవో శ్రీకాంత్ అధికార బలంతో అనుచిత వ్యాఖ్యలు పద్దతి కాదని ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని దూప దీప నైవేద్య సంఘం అర్చకులకు సంఘీభావం తెలుపుతుందని ఈవో తో అర్చకులకి క్షమాపణ చెప్పించాలని లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మరిగంటి శ్రీవత్సవ ముప్పవరం చక్రపాణి ఫణింద్ర శర్మ సంఘ నాయకులు పాల్గొన్నారు

కమలాకర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా...

- **ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల జనవరి 25 (వుదయం):

జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీకి చెందిన పాలిక కమలాకర్ కిరణా షాపు షాట్ సర్క్యూట్ తో ధ్వంసం కాగా పాలిక కమలాకర్ కుటుంబ సభ్యులు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో కలిసి నష్టపరిహారం అందించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తక్షణ సాయంగా 5వేల రూపాయలను అందజేసి కలెక్టర్ రెవెన్యూ అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని కరుణాకర్ కుటుంబానికి అండగా ఉంటామని మున్సిపల్ తరపున స్ట్రీట్ వెండర్ షెడ్డు నిర్మాణానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు అర్బన్ హౌసింగ్ కాలని లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో 34 కోట్ల తో వాటర్ ట్యాంక్ సెప్టిక్ ట్యాంక్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు 520 ఇండ్లలో డ్రైనేజీ సమస్య రహదారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు మున్సిపల్ ఎన్నికల్లో తాను బలపరిచే అభ్యర్థులను ప్రభుత్వ పక్షాన ఉన్న అభ్యర్థుల గెలుపు కృషి చేయాలని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అండగా ఉంటానన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ హౌసింగ్ కాలనీకి చెందిన శెట్పల్లి కిషన్ సుమన్ రవి ముజాహిద్ శ్రీను మల్లన్న పట్టణ నాయకులు శరత్ రావు మహేష్ జంగిలి శశి తదితరులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

- **నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం**
- **ప్రతి ఓటరు తన ఓటింగ్ హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి**
- **జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలో పాల్గొన్న పెద్దపల్లి ఆర్డిఓ**

పెద్దపల్లి, జనవరి - 25 (వుదయం ప్రతినిధి) :

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య అన్నారు.

ఆదివారం పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ నిజాయితీగా నాయకులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ, ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని , ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. 2026వ సంవత్సరం నా భారత దేశం నా ఓటు అనే థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. మన దేశంలోకులం,మతం,ప్రాంతం,వర్గం, భాష, పేదరికం,ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆర్డిఓ పిలుపునిచ్చారు.అనంతరం పెద్దపల్లి ఆర్డిఓ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువతను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. సీనియర్ ఓటర్లను ఆర్డిఓ సన్మానించారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఎదగాలి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్య

నారాయణఖేడ్, జనవరి 25 (వుదయం) :

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో మహిళా సంఘాల సభ్యులు వ్యాపార వేత్తలుగా ఎదిగి సమాజంలో ఉన్న తంగా రాణించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.మహిళలు ఆర్థిక స్వావలంబనకు, స్వయం ఉపాధికి బాట వేస్తూ మహిళా సంఘాల జాతర పేరిట నారాయణఖేడ్ డివిజన్ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయా రుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ మేళాను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నా రాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి ఆదివారం నారాయణఖేడ్ రైతు వేదికలో ప్రారంభించారు.ఈ మేళా రెండురోజులపాటునిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈసందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను పరిశీ లించారు.ఆయా ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ వివరాలను మహిళలతో నేరుగా మాట్లాడి తెలు సుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక ప్రగతిని ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన నాణ్యమైన ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించి విక్రయించేలా ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రా వీణ్య తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు పొంది మహిళలు ఏ విధంగా స్వంత వ్యాపా రాలు ప్రారంభించి స్థిర ఆదాయం సాధిస్తున్నారో ప్రజలకు తెలియజేయ డమే ఈ మేళా ఉద్దేశమన్నారు.నారా యణఖేడ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల మహిళా సంఘాల ఉత్ప త్తులు ఇక్కడ ప్రదర్శించారని, ఇతర మహిళలకు స్ఫూర్తి దాయకంగా ఉండేలా సెర్ప్, మెప్మా సంయుక్త ఆధ్వ ర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.నాణ్యమైన ఉత్పత్తులను చూసి పెద్ద మొత్తంలో ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేయడం ద్వారా మహి ళలకు చేయూత నివ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరు లను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.వడ్డీ లేని రుణాలు, బ్యాంకు ద్వారా నేరుగా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వారిని వివిధ వ్యాపారాల్లో రాణించేలా ప్ర భుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్గానిక్ పండ్లు, కూరగా యలు సాగు చేయడం, బోటిక్ నిర్వ హణ, ఆహార ఉత్పత్తుల తయారీలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు.అయితే మార్కెటిం గ్, ప్యాకింగ్, లేబెలింగ్‌పై మరింత దృష్టి సారించి బల్క్ మార్కెటింగ్ చేపడితే వారి ఆదాయం మరింత పె రుగుతుందని, అందుకు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాల సభ్యులు ఇతర అవసరాలకు వినియో గించకుండా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం పొందే దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో నారా యణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డీ ఆర్‌డీఓ అడిషనల్ పీడీ సూర్యారావు, తహసిల్దార్,ఏ పి ఎం లు, డిపిఎంలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

మరికల్, జనవరి 25 (వుదయం) :

మరికల్ మండల కేంద్రంలోని శుక్ర వారంఇందిరా గాంధీ చౌరస్తాదగ్గర జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భం గా 18 సంవత్సరాలు నిండిన యువత యువకులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని మరికల్ తహసిల్దార్ రామకోటి అవగాహన కల్పించారు ఓటు హక్కు మన జన్మ అక్కని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రతి యువత ఓటు నమోదు చేసుకోవాలని మరియు యువత అవగాహన కల్పించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్ ఐ సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి హరీష్ మల్లేష్ ఎల్ రాములు రాఘ వేందర్ రామకృష్ణ రామకృష్ణతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా శివ మహా పడిపూజ

నారాయణపేట టౌన్, జనవరి 25(వుదయం):

జిల్లా కేంద్రంలోని జెంగిటి మల్లేష్ గురు స్వామి ఇంట్లో శివ స్వామి మహా పడిపూజ ఆదివారం ఘనంగా నిర్వ హించారు. రథసప్తమి సందర్భంగా ఆదివారం ఈ పూజా కార్యక్రమాలను ఉదయం నుండి ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిల ర్ కాకర్ల నారాయణమ్మ, గురుస్వామి గౌరీ శంకర్,గొల్ల నర్సింలు, ఆంధ్ర శీ ను,జంగిటి రాము, ఆనంద్,చిన్న మల్లేష్ తో పాటు 150 మంది శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

శాస్త్రోక్తంగా సూర్యనారాయణ హోమం

నాగర్ కర్నూల్, జనవరి 25 (వుదయం) :

జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాల యంలో రథసప్తమి పర్వదినం పురస్క రించుకొని ఆదివారం నాడు ప్రత్యేకం గా సూర్య దేవునికి అభిషేక పూజలు సూర్యనారాయణ హోమం శాస్త్రోక్తంగా వేద మంత్ర చరణాల మధ్య నిర్వహిం చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.సూర్యనారాయణ హోమాన్ని ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాస చార్యులుప్రత్యేకంగా నిర్వహించారు. భక్తులచే సామూహికంగా సూర్యనారా యణ స్వామి వారికి విశేష ద్రవ్యాలతో అభిషేక పూజలు ఆయన నిర్వహిం చారు. అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే అల్పాహారం భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు అర్థం రవీందర్, గొల్ల రాములు,టి.మల్లేష్, మన్నపు రెడ్డి, రమాదేవి,శారద, శివ, పాండు,నందకి షోర్ భక్తులు మహిళలు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటు ఒక వజ్రాయుధం

జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట, జనవరి 25(వుదయం) :

ఓటు హక్కు ద్వారా నిజాయితీ కలిగిన ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడానికి వీలుంటుందని, 18 సంవత్సరాలు పైబడిన ప్రతీ యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్ట రేట్ వద్ద ఓటరు అవగాహన ర్యాలీని ఆమె జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛాయుత వాతావ రణంలో వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థులైన నాయకులను ఎన్నుకుం దుకు ఓటు వేయాలని ఆమె కోరారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్క రించుకుని యువ ఓటర్లు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానిం చారు.అనంతరం కళా బృందం పాడిన ఓటరు చైతన్య గీతాల మధ్య కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీ శాసన్ పల్లి రోడ్డు, ఆర్డీవో కార్యాలయం, పాత బస్టాండ్ మీదుగా సత్యనారా యణ చౌరస్తా వరకు చేరుకుంది. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీలో పా ల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు చౌరస్తా లో మానవ హారం ఏర్పాటు చేశారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను విద్యార్థు లతో ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రామచం దర్ నాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, డీపీ ఆర్ ఓ రషీద్, ఎంఈవో బాలాజీ, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, నర్సి రెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

దేవరకద్ర, జనవరి 25 (వుదయం):

దేవరకద్ర మండల పరిధిలోని భూత్పూర్ గ్రామంలో మున్సిపాలిటీ ఒకటవ వార్డ్ కౌన్సిలర్ బాలకోటి శుక్ర వారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు ఆయనతోపాటు మాజీ వార్డ్ మెంబర్ నరసింహ రమేష్ సాబీర్ ముస్తాక్ సైఫ్ లక్ష్మణ్ కేశవులు గోవిందు చందర్ భాష టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వాళ్లతో పాటు మహిళలు యువకులు మరియు భూత్పూర్ అమిస్తాపూర్ వివిధ తండాలకు చెందిన వందల మంది బిహారీష్ కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను చూసి మీ కాంగ్రెస్ పార్టీలో చేరినామని మరియు ఎమ్మెల్యే గ్రామాలని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చాడు ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వైద్య శిబిరానికి విశేష స్పందన

జిన్నారం జనవరి 25(వుదయం):

బొల్లారం మున్సిపాలిటీ లో పేద ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీటవేస్తూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలాజీ నగర్ లో శుభకర ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది శిబిరంలో పాల్గొన్న రోగులకు బీపీ షుగర్ థైరాయిడ్ ఈసీజీ వైద్య పరీ క్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా పేదల ఆరో గ్యానికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రి బృందాన్ని అభినం దించారు. కార్పొరేట్ వైద్య సేవలను శిబిరంలో ఉచితంగా అందిస్తున్నారని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవా లని కోరారు. కార్యక్రమంలో స్థానికులు దమ్మయ్య నాయుడు సందీప్ రెడ్డి శ్రీహరి రాజు మల్లేష్ ఆసుపత్రి డాక్టర్ రమేష్, వైద్య బృందం, మహిళలు రోగులు స్థా నికులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు

జిన్నారం, జనవరి 25(వుదయం) :

బొల్లారం డివిజన్ పరిధిలో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి మండపా న్ని ఆదివారం రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చదువుల తల్లి సరస్వతీ దేవి కృపాకటా క్షాలు అందరికీ సిద్ధించాలని ఆకాం క్షించారు. విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వా హకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.

గుంటలో పడి ముగ్గురు విద్యార్థులు మృతి

ఊరుకొండ , జనవరి25 (వుదయం):

సరదా ముగ్గురు చిన్నారులు ప్రాణాలు బలి ఘటన ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా.. ఊరుకొండ మండలం ముచ్చర్లప ల్లి గ్రామంలో చోటుచేసుకుంది.ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి కుమార్తె సిరి (14) కుమారుడు హిమాన్షు (11) , శ్రీకాంత్ రెడ్డి సోదరి కుమార్తె స్నేహ (15) హైద రాబాదులో చదువుతున్నారు. సెలవులు ఉండడంతో తమ సొంత గ్రామానికి వచ్చారు. ఆదివారం పిల్లలు అందరూ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. ఈ క్రమంలోహిమాన్షు వ్యవసాయపొలంలో ఉన్న సరదాగా ఆటలు ఆడుకుంటూ నీటి గుంతల పడిపోయాడు. అతడిని కాపాడే ప్రయత్నంలో సిరి, నేహా సైతం నీటి గుంటలో పడిపోయారు. అప్పటికే విషయం చుట్టుపక్కల వారి ద్వారా గ్రా మస్తులకు తెలియజేయడంతో అందరూ కూడా చేరి నీటి గుంటలో పడి ప్రాణాల ను కోల్పోయిన వారిని వెతికి బయటకు తీశారు. ఒకేరోజు ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల

గద్వాల జనవరి 25 (వుదయం) :

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రము లోని శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయములో గద్వాల పెద్ద జాతర సందర్భంగా ఆదివారము మంత్రాలయ శ్రీరాఘవేంద్ర స్వామి మఠం విచారణ కర్త దిన్ని ప్రభాకర్ రావు ఆధ్వర్యములో విడుదల చేశారు. ఈ సందర్భముగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గద్వాల కోటలోని శ్రీ భూలక్ష్మీ చెన్నకే శవ స్వామి దేవాలయములో మాఘ శుద్ధ ద్వాదశి రోజు నుండి ఆరు రోజు లపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు కా ర్యక్రమానికి మాజీ మంత్రివర్యులు డీ కె సమరసింహా రెడ్డి రెండవ రోజు స్వామి వారి కళ్యాణమహోత్సవానికి గద్వాల శ్యాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దంపతులు, మూడవ రోజు మం త్రాలయ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 1008 శ్రీ సుబుదేంద్ర తీర్థ శ్రీపాధులవారి ఆధ్వర్య ములు రాత్రి పది గంటలకు రథోస్సవం, నాల్గవరోజు తెప్పోస్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ పాల్గొంటా రని తెలిపారు . ఈ సమావేశములో శ్రీ మఠం మేనేజర్ శ్రీపాధ్ జోషి, అర్చకు లు ఎర్రవల్లి రాఘవేంద్రచార్, వల్లూరు రాఘవేంద్రచార్, దిన్ని పాంచంజన్య, దిన్ని సుజయింద్ర, సైకిల్ శాపు తిమ్మ ప్ప, నాయకి కేశవులు, మిమిక్రి ఆర్టిస్ట్ నరసింహ రాజు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పేటలో ప్రారంభమైన ప్రచార పర్వం

నారాయణపేట జనవరి 25(వుదయం) :



ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కొన్ని పార్టీల అభ్యర్థులు తమ వార్డుల లో ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నా రు. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన పలు పార్టీల అభ్యర్థులు ఆయా వార్డుల లో ఆదివారం ప్రచారాన్ని కొనసాగిం చారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల యువకులతో ప్రచారాన్ని కొనసాగించి గతంలో ఎన్నడూ లేని విధంగా వారం రోజుల ముందు నుండే రాత్రి వేళల్లో మందు విందులతో వారిని ఆకట్టు కుంటున్నారు. తమకే ఓటు వేయాలని వారిని కట్టుదిట్టం చేస్తున్నారు.

పక్క వార్డుపై కన్నేసిన మాజీలు...

గతంలో కొందరు మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది ఐదు సంవత్సరాలు అవా ర్డుకు సేవ చేయని వారు ప్రస్తుతం అదే వార్డులో తమకు స్థానం దక్కడం లేదని పక్క వార్డుపై కన్నేసి ఆశావాహులను ఆకట్టుకుంటున్నారు. గతంలో గెలిచిన వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆయా వార్డుల ఓటర్లు ప్ర శ్నించడంతో దీనిని దృష్టిలో ఉంచుకొని పక్క వార్డుపై కన్నేసి ఆ వార్డులో టికెట్ తీసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. దీనితో అదే వార్డులో పని చేసిన వారు కొత్తవారు రావడంతో వారికి టికెట్ దొరుకుతుందా అనే సం దిగ్ధంలో ఉన్నారు.

వార్డులలో తలనొప్పిగా మారనున్న కేటాయింపులు....

ప్రస్తుతం జరగనున్న నారాయణపేట మున్సిపల్ ఎన్నికలలో 24 వార్డులకు గాను అభ్యర్థులను కేటాయించేందుకు నాయకులకు ఆయా వార్డుల నుండి తలనొప్పిగా మారనున్నాయి. గతంలో మాదిరిగా అభ్యర్థులను కేటాయించా లని ఆలోచనలో ఉన్న ఆది నాయకులు పక్కవార్డుపై కన్నేసిన వారికి టికెట్ ఇస్తే ఆయా వార్డుల ప్రజలు మద్దతు ఇస్తారా అనే సందిగ్ధంలో నాయకులు ఉన్నారు.

ప్రారంభమైన ప్రచార పర్వం...

మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం వివిధ పార్టీల అభ్యర్థులు తమ ప్రచా రాన్ని ఆదివారం కొనసాగించారు. ఇందులో భాగంగా 9వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి ముసటి జ్యోతి కార్యకర్త లు నాయకులతో కలిసి ఈ ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఓటర్లను అడుగుతున్నారు. ఈ కార్య క్రమంలో రాజు,వెంకట్ లతోపాటు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటరు దినోత్సవం పై ర్యాలీ

జిన్నారం, జనవరి 25 (వుదయం):

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అధికారులు విద్యార్థులు యువకులు ఓటు హక్కు వినియోగంపై ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ మాట్లా డుతూ... జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించిన ట్లు తెలిపారు. అనంతరం ఓటరు దినో త్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువందన్నారు. ఒక్క ఓటు సమాజ మార్పునకు దోహదం చేస్తుంద న్నారు. అలసత్వంతో ఓటు వేయకపోతే ప్రశ్నించే హక్కు కోల్పోతామని ఒక్క ఓటు అభ్యర్థుల గెలుపోవటములను నిర్ణయిస్తుందని వివరించారు. కార్య క్రమంలో రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ విద్యార్థులు యువకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించండి

నారాయణపేట జనవరి 25(వుదయం) :

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని విస్త రించే విధంగా కృషి చేయాలని జిల్లా వ్య వసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ అన్నారు.నారాయణపేట జిల్లాలో భారత ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ సాధన కొరకు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ భారతి స్వచ్ఛంధ సంస్థ సహకారంతో ఎన్. ఎం. ఎన్. ఎఫ్5 రోజుల ముగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా గ్రామ భారతి నా రాయణపేట గౌరవ అధ్యక్షులు జయ చంద్ర మోహన్ వ్యవసాయ క్షేత్రంలో ముగిసింది.కార్యక్రమంలో జిల్లా వ్య వసాయ శాఖాధికారి జాన్ సుధాకర్ సభను ఉద్దేశ్యించి కృషీసఖీలకు నారాయ ణపేటలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు వారి బాధ్యతలు, ప్రతి నెల వారికి గౌరవవే తనంతో పాటు ఇంకా ఎలాంటి ప్రయోజ నాలు చేకూరుతాయి అని విషయాలు తె లియచేసారు. ముఖ్య అతిథులుగా గ్రామ భారతి గౌరవాధ్యక్షులు , నాబార్డ్ పూర్వ సి జి ఎం పాలాది మోహనయ్య,గ్రామ భారతి అధ్యక్షులు మోటూరి సూర్యకళ, కృషీ సఖీలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం ప్రతీ నెల జయచంద్ర వ్యవసాయ క్షేత్రంలో ఇకముందు కూడా కొనసాగుతుందని అన్నారు. నారాయ ణపేట జిల్లా ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందటం, దీనికి ప్రభుత్వం మహిళలకు శిక్షణ ఇచ్చి ముందంజలో ఉంచటం వ్యవసాయ విధానంలో పెను మార్పుకు దారి తీస్తుందని హర్షం వ్యక్తం చేసారు. శిక్షణ పూర్తి చేసుకున్న కృషీ సఖీలకు ధృవీకరణ పత్రాలను,ప్రకృతి వ్యవసాయ పుస్తకాలను,సాహిత్యాన్ని అందజేశారు.కార్యక్రమంలో రఘోత్తమ ఆచార్యులు, భారతీయ కిసాన్ సంఘ్ వెంకోబ, గ్రామ భారతి నారాయణపేట ప్రధాన కార్యదర్శి మన్నపురం సత్యనారా యణ, దేవేందర్ రాజు , ముకుందా రెడ్డి , జ్ఞానేశ్వర్, శిక్షకులు రాజేష్, పాలమూర్ గ్రామ భారతి అధ్యక్షులు రాజనరసింహ, నారాయణపేట రైతులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్యం సాధించేవరకు పోరాడాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నారాయణఖేడ్ జనవరి 25 (వుదయం ప్రతినిధి) విద్యార్థినీలు తమ లక్ష్యం సాధించేవరకు నిరాశ చెందకూడదని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉద్బోధించారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం లోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి , సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో అందిస్తున్న వసతులు, భోజన ఏర్పాట్ల ను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, భోజనం రుచిగా ఉందా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యంగా ఉందని, మెనూ ప్రకారమే అందిస్తున్నా రని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు. డైనింగ్ హాల్ లేకపోవడంతో భోజన సమయంలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీ సుకురాగా, దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మా ట్లాడుతూ లక్ష్యంతో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చని అన్నారు. చదువుపై పూర్తి దృష్టి కేంద్రీకరించి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.ఎమ్మెల్యే సంజీవరెడ్డి మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధా న్యత ఇస్తోందని తెలిపారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యార్థులకు నైపుణ్యా లతో కూడిన నాణ్యమైన విద్యను అంది స్తున్నామని, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ విద్యా విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థు లు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయా లను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నారాయణఖేడ్ పట్టణంలోని అర్బన్ ఫారెస్ట్‌ను పరిశీలించారు. స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడి వసతి సౌకర్యాలు, నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రంథాలయంలో సౌక ర్యాలపై అడిగి తెలుసుకున్నారు.ఈ కా ర్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

తిమ్మప్ప జాతర ఉత్సవాలు ప్రారంభం

మక్తల్ జనవరి 25(వుదయం) :

మక్తల్ మండలంలో మద్వార్ గట్టు తిమ్మప్ప శ్రీ లక్ష్మి వెంకటేశ్వర జాతర ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ జాతర ఉత్సవాలకు రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సతీ సమేతంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించా రు. గట్టు తిమ్మప్ప శ్రీ లక్ష్మి వెంకటేశ్వర జాతర సందర్భంగా హోమియో పతి మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు.ఈ జాతరకు చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారం రోజుల పాటు జరిగే ఈ జాతరకు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొంటారు.

కనుల పండుగగా పాలెం బ్రహ్మోత్సవాలు

నాగర్ కర్నూల్ జనవరి 25 (వుదయం) :

జిల్లా లోని బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అల్మేరల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శోభయానంగాజరుగుతు న్నాయి.రథసప్తమి సందర్భంగా ఆదివారం నాడు వేలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలుసామూహికంగా నిర్వహించారు.భక్తులకు ఆలయ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి బ్రహ్మోత్సవా లకు అన్ని రోజులు అన్న ప్రసాద పంపిణీ నిర్వహిస్తు న్నారు. ఆలయంలో తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేకంగా అభిషేక పూజలు,రథసప్తమి సందర్భం గా ప్రత్యేక హోమాలు వేదమంత్రచరణల మధ్య నిర్వహించారు.భక్తులు స్వామి వారికి ముడుపులు, తులాభారం,సమర్పించారు. స్వామివారికి వివిధ కైంకర్యాలు,వివిధ వాహన సేవలు ప్రత్యేకంగా నిర్వహించారు.ఈ కార్యక్